
సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

బుధవారం, జూలై 31, 2024

డిజిటల్




## రెండో విడత

### నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

# రైతు రుణమాఫీ

తెలంగాణ ప్రభ, హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలోకి వస్తే రూ.2లక్షల్లోపు రైతు రుణాలను మాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ వరంగల్‌లో ప్రకటించింది. ఈ మేరకు ఇప్పటికే రూ.లక్ష రుణాన్ని మాఫీ చేశారు. తెలంగాణలో 11,34,412 మందికి రూ.6034 కోట్లను ఇప్పటికే చెల్లించారు. రెండో విడతలో 6,40,223మందికి రూ. 6190 కోట్లను విడుదల చేశారు. మొదటి రెండు విడతల్లో రుణమాఫీ లబ్ది పొందిన వారిలో నల్గొండ జిల్లా మొదటి స్థానంలో, చివరి స్థానంలో హైదరాబాద్ ఉంది. 2024 మే6న వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రూ.2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని ప్రకటించామని దానిని నిలబెట్టుకున్నట్టు రేవంత్ రెడ్డి చెప్పారు. తన ప్రకటనను గత ప్రభుత్వ నేతలు హేళన చేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ అసలు కంటే వడ్డీలకే సరిపోయిందన్నారు. రాష్ట్రం ధనిక రాష్ట్రంగా ఉన్నా రుణమాఫీ చేయలేదన్నారు.రూ.19వేల కోట్ల అంచనాలు వేసి నాలుగు విడతల్లో చెల్లింపులు చేసి రూ.7వేలు కోట్లను మాత్రమే చెల్లించారన్నారు. రెండు విడతల్లో రూ. 25వేల కోట్లను మాత్రమే చెల్లించారని ఆరోపించారు. హైదరాబాద్‌లో పాటు 566 రైతు వేదికల్లో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి పార్లమెంటు నియోజక వర్గం నుంచి 15మంది లబ్దిదారులకు సీఎం చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. అసెంబ్లీలో జరిగిన కార్యక్రమంలో అన్ని పార్లమెంటు సెగ్మెంట్‌ల నుంచి వచ్చిన లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటికే రూ.లక్ష లోపు రైతు రుణాలను మాఫీ చేశామని రేవంత్ రెడ్డి తెలిపారు. రూ.1.50 లక్షల లోపు వ్యవసాయ రుణాలను జూలై 31లోగా మాఫీ చేస్తామన్నారు. మంగళవారం ఉదయం అసెంబ్లీలో జరిగే కార్యక్రమంలో లక్షన్నర లోపు రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మంగళవారం సాయంత్రంలోగా లబ్దిదారుల ఖాతాలకు నగదు జమ చేస్తారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటన ముగిసిన తర్వాత ఆగస్టు నాటికి మొత్తం రూ.2 లక్షల రుణమాఫీ పూర్తవుతుందని చెప్పారు.




సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ
WANTED
సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్ : 99854 44342

# రాయదుర్గం - శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌కు మెట్రో అవసరం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- దాదాపు 10 లక్షల మంది ఉద్యోగులు
- రాయదుర్గం, గచ్చిబౌలి వంటి ప్రాంతాలలో పనిచేస్తున్నారు
- మెట్రో రైల్ ను విస్తరించేలా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలి
- విస్తరణను కుదించేలా ఉండకూడదు



**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫేజ్ –1 కింద 69 కిలోమీటర్ల మేర మూడు రూట్లలో హైదరాబాద్ మెట్రో రైలును చేపట్టి విజయవంతంగా పూర్తి చేశాం. మెట్రో రైల్ విస్తరణలో భాగంగా ఫేస్ – 2 పనులకు గతంలోనే శంకుస్థాపన చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి శంషాబాద్ ఎయిర్పోర్ట్ – రాయదుర్గం రూటును రద్దుచేసి అక్కడి ప్రజలను అపహాస్యం చేసింది. రాయదుర్గం మీదుగా కాకుండా ఓల్డ్ సిటీ మీదుగా మెట్రోను నిర్మిస్తామంటూ ప్రభుత్వం చెబుతుంది. ఓల్డ్ సిటీలో మెట్రో నిర్మాణం చేపట్టండి మేము దానిని స్వాగతిస్తం. కానీ రాయదుర్గం మీదుగా మెట్రో అవసరం లేదనడం సరైన చర్య కాదు. ప్రతినిత్యం సుమారు పది లక్షల మంది ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిస్తారని, ఇది అనవసరం కాదు అవసరం. మెట్రో రైల్ ద్వారా నగరాభివృద్ధి ఎంతగా జరిగితే అంతా చేపట్టండి. రాయదుర్గం – శంషాబాద్ రూట్ పై రాజకీయ కోణం కాకుండా ప్రజల అవసరాలను గుర్తించి ఆ పనులను కొనసాగిస్తే దీని ద్వారా వికారాబాద్, శేరిలింగంపల్లి నియోజకవర్గాలతో పాటు పలు ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. మెట్రో రైల్ ఫేజ్ –2 కోసం 24 వేల కోట్లు అవసరమవగా 1100 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ పనులను ఎప్పుడు పూర్తి చేస్తారని దానిపై నిర్దిష్ట కాలపరిమితి లేదు. కాబట్టి ప్రభుత్వం వెంటనే నిర్దిష్ట కాలపరిమితిని పెట్టి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి. ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ ఫేజ్ –3 కింద చేపడతామని అంటున్న దాదాపు 200 కిలోమీటర్ల మెట్రో రైల్ గురించి అసలు ఊసే లేదు. ఫేజ్ –3 పనులు చేపడదామనే ఆలోచన ఉందా లేదా అటకెక్కించారా అనేది స్పష్టం చేయాలి. కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకనంద అన్నారు.



## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్లు పాత సామన్ల వేలం

### ఎస్పీ అఖిల్ మహాజన్

**తెలంగాణ ప్రభ ( సిరిసిల్ల):** రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో వాహనాల పాత టైర్లు, బ్యాటరీలు, ఇంజన్ ఆయిల్, పాత సామన్లు వేలం వేయనన్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ మంగళ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాడూరు పోలీస్ హెడ్ క్వార్టర్లు ఆగస్టు 7వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఆధార్ కార్డు తో సహా హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు ఆర్ఐ +0187126 56428 నంబర్ లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.



## వర్షాకాలం ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి

### టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్యోత్స్నాశివారెడ్డి

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** వర్షాకాలం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రజల భద్రత కోసం డ్రైనేజీ, రోడ్లు వీధి దీపాలు, మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని టీపిసిసి ప్రధాన కార్యదర్శి కొంపల్లి 11వ వార్డు కౌన్సిలర్ జ్యోత్స్నా శివారెడ్డి అన్నారు. ఈ సంద ర్భంగా ఆమె మంగళవారం కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు.



## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. లయన్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ గంటమనేని బాబు రావు జన్మదిన వేడుక సందర్భంగా అన్నదాన కార్య క్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ భానుచందర్, పీడీజీ లయన్ అనంతుల శివప్రసాద్, మడుపు నవీన్, డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, పీఆర్సీ లయన్ గుగ్గిళ్ళ జగన్ గౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## నిధులు కేటాయించకపోవడంపై

### ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఓ బి సి మో ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ముట్టడించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి బిసి డిక్లరేషన్, బీసీలకు బడ్జెట్లో ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. అధికారులకు ఇచ్చిన వినతి పత్రాలు సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఎర్ర మహేష్ అల్లాడి రమేష్, రేగుల మల్లికార్జున్, రవీందర్, దాసరి శ్రీనివాస్, గుండెల్ని వేణుగోపాల్, శ్రీనివాస రావు, బూర విష్ణు, సురువు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఓబీసీ మోర్చా వినతి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఓబీసీ మోర్చా పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ విషయంలో, రిజర్వేషన్ల విషయంలో బీసీలకు జరుగుతున్న అన్యాయం, ఆరు గ్యారంటీ ల అమలు గురించి జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు వినతి పత్రాన్ని రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఉరుమళ్ళ చరణ్, బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జగిత్యాల పట్టణ అధ్యక్షులు గోపాల్, ఆముద రాజు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు గంద్ర వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి సంకు నరేందర్, బీజేపీ నాయకులు ఉన్నారు.



## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**తెలంగాణ ప్రభ ( సిరిసిల్ల) :** సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి సారధి కళాకారులు మంగళవారం గాంధీ చౌరస్తా వద్ద పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళాకారుల సంఘం అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కళాకారులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న పిఆర్సి తో కలుపుకొని జీవితాలు రావడంతో రాష్ట్రంలో ఉన్న 583 మంది కళాకారుల జీవితాల్లో వెలుగు నిండిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. పిఆర్సి పెంచేందుకు సహకరించిన మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాకారులు శ్రీరాముల రామచంద్రం, గడ్డం దేవయ్య, గడ్డం శ్రీనివాస్, పోత్తూరు రాజు, వంతులదుపుల ఝాన్సీ, గుగ్గిళ్ళ పరిశ్రమలు, పూడూరు సంజీవ్, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష, లావణ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, గడ్డం నరసయ్య, నీలి రవీందర్, కళాకారులు కమ్మరి తిరుపతి, ఆకులు దేవయ్య పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ముట్టడించిన నేతన్నలు

- ఉపాధి కల్పించాలంటూ ఆందోళన
- అధికారులకు వినతిపత్రం
- తొమ్మిదో రోజుకు చేరిన దీక్షలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఉపాధి కల్పించాలని నేతన్నలు చేసిన నినాదాలు కలెక్టరేట్ ఏరియా అంత దద్దరిల్లిపోయింది. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వస్త్ర పరిశ్రమ జేఏసి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ముట్టడించి ఆందోళన చేపట్టారు. నిరవధిక దీక్షలు తొమ్మిదో రోజుకు చేరుకున్నాయి. తమ నిరసనలో భాగంగా భారీగా తరలివచ్చిన నేతన్నలు కలెక్టరేట్ ప్రధాన ద్వారం ముందు బైఠాయించి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ సంక్షోభంలో కూరుకుపోయిన పరిశ్రమను కాపాడాలని కోరుతూ ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వస్త్ర పరిశ్రమపై అడ్డగోలుగా విధించిన విద్యుత్ ఛార్జీలను ఎత్తివేయాలని ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ను కలిసి పరిస్థితిలను వివరించి వినతి పత్రం అందజేశారు. నిరసన కార్యక్రమంలో అడేపు రవి, రమేష్, సిరిసిల్ల రవీందర్, గోవింద్ రవి, దూడమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజలంతా సంతోషంగా ఉండాలి

### బీఆర్ఎస్ యువ నాయకులు జైహింద్

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ మద్దుమ్ నగర్ లో శ్రీ ఎల్లమ్మ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా భక్తులు అమ్మవారికి సమర్పించిన ఒడి బియ్యాన్ని మంగళవారం బొడ్రాయి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారికి సమర్పించిన ఒడిబియ్యాన్ని భక్తులకు ప్రసాదంగా అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులు బస్తి ప్రజలందరిపై ఉండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో అమ్మవారి ఆశీస్సులు ఉండేలా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జైహింద్, సత్యనారాయణ, నరేందర్, విటల్ గౌడ్, లక్ష్మణ్, రాజేష్, వినోద్, విగ్నేష్, శీను, మహమూద్, బాబురావు, గుల్లన్, శంకర్, జైపాల్ రెడ్డి , రాజు, విటల్, మైలారం రాజు, నరసింహారెడ్డి, విటల్ మనోజ్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పత్రి నిర్మాణానికి నిధులు కేటాయించాలి

### ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** అసెంబ్లీ సెషన్ లో రాష్ట్ర వైద్య శాఖ బడ్జెట్, కోరుట్ల నియోజకవర్గ పలు సమస్యలపై అసెంబ్లీలో ప్రసంగించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ప్రసంగించారు. జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో స్థాపించిన డయాగ్నోసిస్ సెంటర్ లో అడగగానే బెడ్ల సంఖ్య పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. మెటుపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆస్పత్రి శిథిల వ్యవస్థలో ఉండి మొన్న కురిసిన వర్షానికి పై పెచ్చులు ఊడిపడిన సందర్భాలు ఉన్నాయి. అని ప్రజలు ఇలాంటి ఇబ్బందులకు గురి కాకుండా దయచేసి బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన ఆసుపత్రి నిర్మాణ భవనం ప్రారంభించగా, నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవనం నిర్మాణం మధ్యలో ఉందని భవనానికి కోటి రూపాయలు మంజూరు చేయాలని, నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తి అవుతుందని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.





## చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ప్రవచనాలు

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల):** చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో శివనగర్ శివాలయంలో భగవద్గీత భజగోవిందం పై యజ్ఞనంద స్వామి మంగళవారం ప్రబోధించారు. జీవిస్తున్నంత కాలంలోనే పుణ్యకర్మలు చేయాలని అన్నారు. ఆగస్టు మూడో తేదీ వరకు జరిగే ప్రవచనాల కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో సజ్జనం శ్రీనివాస్, సిరిపురం కృష్ణ, లకావత్ మోతిలాల్, సత్యనారాయణ, మల్లేశం, కమలాకర్, రామచంద్రం, అరుణ పాల్గొన్నారు.



## చక్కెర సరఫరా చేయండి

**తెలంగాణ ప్రభ ( సిరిసిల్ల):** రేషన్ షాపుల ద్వారా అంత్యోదయ కార్డుదారులకు చక్కెర సరఫరా చేయాలని కోరుతూ జిల్లా పౌర సంక్షేమ సమితి అధ్యక్షుడు బియ్యం కార్ శ్రీనివాస్ కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో సంవత్సరం నుండి రేషన్ షాపుల ద్వారా అం త్యోదయ కార్డులకు చెక్కర ఇవ్వడం లేదని అ న్నారు. ఈ విషయంపై సివిల్ సప్లై కమిషనర్ కు ఫిర్యాదు చేస్తే ఒక్క మే నెలలో మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఈ విషయం జిల్లా సివిల్ సప్లై అధికారుల దృష్టికి తీసుకువెళ్తే పై అధికారులకు లేఖలు రాశామన్నారు. తమ చేతిలో ఏమీ లేదని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంత్యోదయ కార్డుదారులకు చక్కెర ఇప్పించాలని కోరినట్లు తెలిపారు.



## మాదిగల న్యాయమైన డిమాండ్ ఏబీసీడీ వర్గీకరణ

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** మాదిగల ఏబీసీడీ వర్గీకరణ కోసం ఆగస్టు 5న మాదిగ మహా కూటమి ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం ధర్మదీక్ష పోస్టర్ ను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ధర్మబద్ధంగా చేస్తున్న ఉద్యమం మాదిగ ఉద్యమం అని ఏ బి సి డి వర్గీకరణతోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎన్ఎస్ఆర్ రాజు, తలారి చైతన్య, లక్ష్మణరావు, పురుషోత్తం, మాదిగ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

# గోరింటాకు వేడుకలు



**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** ఆశాఢ మాస సందర్భంగా కోరు ట్ల పట్టణ బ్రాహ్మణ మహిళా సంఘ సభ్యులు గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా సంఘ సభ్యులు ముందుగా సౌభాగ్యానికి అధిష్టాన దేవత అయిన గౌరీ మాతను అలంకరించి పూజించిన తర్వాత ఒకరికొకరు గోరింటాకును పెట్టుకున్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఈ మాసం లో మహిళలు గోరింటాకును పెట్టుకోవడంలో ఒక శాస్త్రియ కోణం ఉందని, దీనిని పెట్టు కోవడం వల్ల శరీరం లో వేడి తగ్గి చలువ చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో పాలేపు స్వప్న, బ్రహ్మన్న గారి శివ రాణి, పద్మజ, శరణ్య, లావణ్య, పూర్ణిమ,జ్యోతి, కరుణ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ



# తెలివి తక్కువ వారితో వాదించకూడదు

మందారపువ్వు టీ తాగి ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన ప్రముఖ నటి నయనతారపై ఓ వైద్యుడు విరుచుకు పడ్డాడు. ఆ వైద్యుడు మరెవరో కాదు.. ఇటీవల సమంతను విమర్శించిన డాక్టరే. 'ది లివర్ డాక్టర్' అనే ఎక్స్ ఖాతాలో ఆయన పోస్టు పెట్టారు. మందారపువ్వుపై ఆమె తనకున్న 8.7 మిలియన్ల ఫాలోవర్లను తప్పుదోవ పట్టిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సమంత తన ఫాలోవర్లను తప్పుదారి పట్టించిన దానికంటే రెండు రెట్లు ఎక్కువగా నయనతార ఆ పని చేస్తోందని మండిపడ్డారు. మందారపువ్వు టీ బాగుంటుందని చెప్పి వదిలేసి ఉంటే అయిపోయేదని, కానీ ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు చెప్పి తన మిడిమిడి జ్ఞానాన్ని జనాలకు కూడా పంచుతున్నారని ఫైరయ్యారు. మందారపువ్వు డయాబెటిస్, హైబీపీ, యాక్నే, యాంటీ బ్యాక్టీరియల్ అంటూ నయనతార చెబుతున్నారని, ఆమె చెప్పిన వాటికి ప్రూఫ్స్ లేవని పేర్కొంటూ, నయనతార పోస్టు ఫొటోలను షేర్ చేశారు. వైద్యుడి విమర్శలపై స్పందించిన నయనతార.. తెలివి తక్కువ వారితో వాదించవద్దు. ఆ విధంగా మిమ్మల్ని వారి స్థాయికి తీసుకెళ్లి ఓడిస్తారు.. అంటూ అమెరికన్ రచయిత మార్క్ ట్వెన్ చెప్పిన సూక్తిని షేర్ చేసింది. అయితే, ఇందులో నేరుగా వైద్యుడిని ప్రస్తావించనప్పటికీ ఆయనను ఉద్దేశించే నయన్ ఈ వ్యాఖ్యలు చేసిందని అంటున్నారు.